# 1104 ఆచార్య పోస్టుల భర్తీకి ఆమోదం

## వర్సిటీల వారీగా భర్తీకి ఏపీ ఆర్థికశాఖ ఆమోదం

ఈనాడు - హైదరాబాద్: విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఆచార్యుల పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రెండు విడతల్లో మొత్తం 1385 ఆచార్య (ప్రొఫెసర్), సహాచార్య (అసోసియేట్ ప్రొఫెసర్), సహాయ ఆచార్య (అసిస్టెంట్ ప్రొఫెసర్) పోస్టుల్ని భర్తీ చేయనున్నారు. తొలివిడత కింద 2016-17 విద్యా సంవత్సరంలో 1104; మలి విడత కింద 2017-18లో 281 పోస్టుల భర్తీ చేపట్టనున్నారు. విశ్వవిద్యాలయాల వారీగా ఈ పోస్టుల భర్తీకి బుధవారం ఆర్థికశాఖ ఆమోదం తెలిపింది. అర్హతలు, ఇతర అంశాలపై మార్గదర్శకాలను ఉన్నత విద్యాశాఖ జారీ చేయనుంది.

**వర్సిటీల వారీగా తొలి (2016–17)/మలి (2017–18) విడతల్లో భర్తీ చేసే పోస్టుల వివరాలు**

| విశ్వవిద్యాలయం | ఆచార్య | సహాచార్య | సహాయ ఆచార్య | మొత్తం |
|---|---|---|---|---|
| ఆంధ్రా | 19/3 | 24/3 | 233/104 | 276/110 |
| శ్రీ వెంకటేశ్వర | 8/2 | 16/0 | 127/48 | 151/50 |
| ఆచార్య నాగార్జున | 9/4 | 24/1 | 72/8 | 105/13 |
| శ్రీ కృష్ణదేవరాయ | 3/0 | 3/0 | 89/23 | 95/23 |
| శ్రీ పద్మావతి | 0/0 | 2/0 | 16/11 | 18/11 |
| ద్రవిడియన్ | 0/1 | 3/1 | 11/2 | 14/4 |
| యోగి వేమన | 2/1 | 10/0 | 39/8 | 51/9 |
| జేఎన్‌టీయూ అనంతపురం | 10/0 | 8/0 | 95/36 | 113/36 |
| జేఎన్‌టీయూ కాకినాడ | 1/0 | 5/1 | 11/23 | 17/24 |
| ఆదికవి నన్నయ్య | 5/0 | 10/0 | 24/0 | 39/0 |
| డాక్టర్ బీఆర్ అంబేద్కర్, శ్రీకాకుళం | 6/0 | 10/0 | 33/0 | 49/0 |
| కృష్ణా | 6/0 | 12/0 | 24/0 | 42/0 |
| రాయలసీమ | 7/0 | 14/0 | 39/1 | 60/1 |
| విక్రమ సింహపురి | 14/0 | 27/0 | 33/0 | 74/0 |